ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
మంగళవారం | 23 ఏప్రిల్, 2024 | పేజీలు : 05

## ఐపిఎల్ టికెట్లు కౌంటర్లలోనే అమ్మాలి



వివరాలు మెయిన్‌లో...

## ధరణి పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియ వేగవంతం చేయాలి



కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**ప్రజాపక్షం/జనగామప్రతినిధి:** ధరణి పెండింగ్ ధరఖాస్తుల ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం తరిగొప్పుల మండలం లోని తహశిల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. రికార్డు రూంను పరిశీలించి రికార్డులను తనిఖీ చేసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల గురించి ఆరా తీశారు. అంతేగాకుండా పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ధరణికి సంబంధించిన దస్త్రాలను తనిఖీ చేసి సంబంధిత సిబ్బందికి తగు సూచనలు చేశారు. అనంతరం స్థానిక కేబీజీవీ పాఠశాలను సందర్శించి వసతుల గురించి ఆరా తీశారు. నాణ్యమైన భోజనాన్ని చిన్నారులకు అందించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం అబ్దుల్‌నాగారం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పర్యవేక్షించారు. రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు కొనుగోలు కేంద్రాల వద్దనే తమ ధాన్యం మద్దతు ధరకు విక్రయించాలని సూచించారు. అనంతరం నర్మెట మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి తనిఖీ చేశారు. ఔషదనిల్వలు, ఓఆర్ఎస్ ప్యాకెట్‌ల గురించి ఆరా తీశారు. పీహెచ్‌సీలో ఓపీ సేవలను మరింతగా పెంచాలని సూచించారు. రక్త పరీక్షలు సరైన విధంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో మండల తహశిల్దార్ కిష్టయ్య, ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, పీహెచ్‌సీ మెడికల్ అధికారి డాక్టర్ స్టెల్లా, సంబంధిత సిబ్బంది, పాల్గొన్నారు.

### మెదక్ ఎంపీ స్థానానికి

## నాల్గోవ రోజు ఏడు నామినేషన్లు

**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** పార్లమెంట్ ఎన్నికల నామినేషన్ ల ప్రక్రి యలో భాగం గా మెదక్ ఎంపీ స్థానానికి నాల్గవ రోజు ఏడు మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారని జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. నామినేషన్ దాఖలు చేసిన వారిలో తెలంగాణ రాజ్య సమితి పార్టీ తుపాకుల మురళీకాంత్, ఇండిపెండెంట్ అభ్యర్థులు గా తుమ్మల పల్లి పృథ్వీరాజ్ 2వ సెట్, డి.శ్రీశైలం రెండవ సెట్, వరి కోలు శ్రీనివాస్, ఎడ్ల కుమార్, లక్ష్మీనారాయణ, మైసా గారి సునీల్ ఇండియా ప్రజా బందు పార్టీ తరపున నామినేషన్ దాఖలు చేశారని కలెక్టర్ తెలియజేశారు.



## జనగామ మార్కెట్‌లో రైతుల ఆందోళన
## ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జనగామ వ్యవసాయ మార్కెట్‌లో రైతుల సోమవారం ఆందోళన చేశారు. గత నాలుగు రోజులుగా మార్కెట్‌లో ధాన్యం నిల్వలు పేరుకు పోయిన నేపధ్యంలో సెవలు ప్రకటించగా సోమవారం పెద్ద మొత్తంలో రైతులు ధాన్యం తీసుకు వచ్చారు. మార్కెట్‌లోని ధాన్యంతో పాటు రైతులు టాక్టర్లలో తెచ్చిన ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం నాయకులతో పాటు రైతులు మార్కెట్ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. సిపిఐ జిల్లా కార్యదర్శి మాజీ ఎంఎల్ఏ సిహెచ్ రాజారెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, రైతు సంఘం జనగామ జిల్లా కార్యదర్శి ఆది సాయన్నతో పాటు పలువురితో అధికారులు చర్చలు జరిపారు. వారి చర్చలు సానుకూలంగా లేకపోవడంతో ఆందోళన ఉద్రిక్తంగా మారింది. దీనితో పోలీసులు పలువురిని అరెస్ట్ చేశారు. అనంతరం ధాన్యం కొనుగోలు చేయకుండా అరెస్ట చేయడం ఏంటని మండిపడుతూ అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ జనగామ మార్కెట్‌లో అధికారులు, వ్యాపారులు రైతుల చలగాటం అడుతున్నారన్నారు. గత 20 రోజులుగా ధాన్యం కొనుగోళ్లలో సమస్యలు వస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. మార్కెట్‌లో జరిగే దోపిడిని అరికట్టడంతో పాటు ఎప్పటికి అప్పులు మార్కెట్‌కు వచ్చే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చొప్పరి సోమయ్య హమాలి యూనియన్ నాయకులు రాజు, రైతు సంఘాల నాయకులు మీట్యానాయక్, చందునాయక్, ఉపేందర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

### అకాల వర్షానికి

## నేల రాలిన మామిడి

- తోటలను పరిశీలిస్తున్న సిపిఐ రైతు సంఘం నాయకులు
- పంట నష్టం పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి
- ఎకరాకు 20 వేల నష్ట పరివారలు అందించాలి
- సిపిఐ రాష్ట సమితి సభ్యుడు కట్టె బోయిన శ్రీనివాస్

**ప్రజాపక్షం/గార:** రైతులను అకాల వర్షం నిండా ముంచింది. నిన్నటి దాకా సాగు నీటి కోసం తండ్లాడిన రైతులు, అతి కష్టం మీద పంటలు పండించారు. తీరా పంట చేతికోచ్చే సమయానికి అకాల వర్షం గాలి దుమ్ములతో రైతులకు అపార నష్టం కలుగుతుంది. ఆదివారం సాయంత్రం గార్ల మండల పరిదిలో కురిసిన అకాల వర్షంతో పంట నష్ట పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ రైతుసంఘం నాయకులు రాగం రమేష్ , సిపిఐ రాష్ట కమిటి సభ్యుడు వైస్ ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండల పరిదిలోని మద్దివంచ గ్రామంలో అకాల వర్షం వలన నేల రాలిన మామిడ తోటలను, కల్లాలో , రోడ్లపై ఆరబోసిన వరి, జొన్న, మొక్కజోన్న, మోదSo వేల నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవడంతో పాటు తడిసిన,వరి, జొన్న, మొక్క జొన్న , ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. నిబందనల పేరుతో ధాన్యానికి తక్కువ ధర, తకంలో తేడాలు చేసి రైతులకు నష్టం కలిగించే చర్యలు చేబడితే ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. పంటలను సందర్శించిన వారిలో సిపిఐ రైతు సంఘం నాయకులు దూపాటి జనార్ధన్, పురుషోత్తం ,బిక్షం, రైతులు రాగం రాము, పుల్లయ్య ,బీమ్ల ,పొన్నం ఉపెందర్,తదితరులు పాల్గోన్నారు.



## కాంగ్రెస్ కార్యకర్తలను
# ఇబ్బందులకు గురిచేసిన వారిని పార్టీలో చేర్చుకుంటారా...

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** కాంగ్రెస్‌పార్టి కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేసిన వారిని పార్టీలో చేర్చుకుంటారా అని నేలపోగుల గ్రామంలోని కాంగ్రెస్ కార్యకర్తలు వ్యతిరేకించారు. సోమవారం మండలంలోని నేలపోగుల గ్రామంలో కాంగ్రెస్‌పార్టి కార్యకర్తల సమావేశం నిర్వహించగా ఈ సమావేశానికి కాంగ్రెస్‌పార్టి మండల అధ్యక్షులు, కొల్లూరి శివకుమార్, ముఖ్య నాయకులు హాజరయ్యారు. సమావేశాన్ని సీనియర్ నాయకులు ప్రారంభించడంతో కాంగ్రెస్‌పార్టి కార్యకర్తలు జోక్యం చేసుకొని మాట్లాడుతూ గత పది సంవత్సరాలు బీఆర్ఎస్‌లో పదవులు అనుభవించి డబ్బు వ్యామోహంతో కాంగ్రెస్ పార్టి నాయకులపై దాడి చేసి ఇబ్బందులకు గురి చేశారని ఇపుడు కాంగ్రెస్‌పార్టి అధికారంలోకి రాగానే కాంగ్రెస్‌లో చేరి గ్రామంలో చిచ్చు రేపుతున్నారని వారు మండిపడ్డారు. దూసరి గణపతిని పార్టీలోకి ఆహ్వానించొద్దని కాంగ్రెస్ పార్టి సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి గుగ్గిళ్ల నర్సయ్య, గ్రామంలోని కాంగ్రెస్‌పార్టి సీనియర్ నాయకులు నిరసన వ్యక్తం చేస్తూ మధ్యలోనే వెళ్లిపోయారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ మండల నాయకులు గుర్తించి ఇబ్బందులకు గురి చేసిన వారిని పార్టీలో చేర్చుకుంటే నేలపోగుల గ్రామంలో కాంగ్రెస్‌పార్టిని నిర్మానుష్యం చేస్తారని వారు తెలిపారు. సమావేశం నుండి మధ్యలో వెళ్లిపోయిన వారిలో పార్టీ కార్యకర్తలు జోగు రాజు, జోగు ఆంజనేయులు, గోగు కొమురయ్య, గుగ్గిల్ల అబ్బసాయిలు, జనగాం నరసింహ, గుగ్గిల్ల రాంచందర్, సత్తయ్య, నాగరాజు, మహేందర్, ఉప్పలయ్య, నాగేష్, కృష్ణ, సత్తయ్యలున్నారు.



## మెలుకువలు నేర్చుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలి




**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** సాధించిన ఉద్యోగంలో మెళుకువలు నేర్చుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని సంఘమిత్ర కళాశాల కరస్పాండెంట్ గుర్రపు రవీందర్ అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సంఘమిత్ర డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో సోమవారం కళాశాల కరస్పాండెంట్ గుర్రపు రవీందర్, ప్రిన్సిపాల్ ఎలుగూరి హరికృష్ణ అధ్యక్షతన, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో జెన్ ప్యాక్ట్ కంపెనీ హెచ్ఆర్ శ్యామ్ సన్ మెగా జాబ్ మేళాలో అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగింది. ఈ జాబ్ మేళాకు 153 మంది అభ్యర్థులు హాజరు కాగా జెన్ ఫ్యాక్ట్ కంపెనీ హెచ్ఆర్ 46 మంది అభ్యర్థులను ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ గుర్రపు రవీందర్ మాట్లాడుతూ జాబ్ మేళా ద్వారా వచ్చిన ఉద్యోగాలను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని, ఉద్యోగాలలో మెలుకువలు నేర్చుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్ మొగిలి, రాజశేఖర్, నరేష్, ప్రవీణ్, ఆనంద్, ఉదయలక్ష్మి, మమత, రాజు, రంజిత్, సిబ్బంది, పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ నామినేషన్ పత్రాలు అందజేత




**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధిః** సంగారెడ్డి కలెక్టర్ ఆఫీసులో జహీరాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను గాలి అనీల్ కుమార్ ఎన్నికల అధికారి వల్లూరి క్రాంతికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ పతి శ్రీపోచారం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ సంగారెడ్డి జిల్లా జెడ్పీ చైర్మన్ మంజుశ్రీ, జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులు ప్రారంభం



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. సోమవారం మండలంలోని ములుకనూరు, కొత్తపల్లి, వంగర, రంగయ్యపల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో మరుదొడ్ల నిర్మాణ పనులు మొదలుపెట్టారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ వీరేశం మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 20 పాఠశాలలకు రూ. 60లక్షల నిధులు మంజూరైనట్లు తెలిపారు. పాఠశాలలో తాగునీరు, మరుగుదొడ్ల నిర్వహణ, కరెంటు రిపేర్లు, తరగతి గదుల మరమ్మత్తులు ఈ నిధులు వినియోగిస్తారన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో పాఠశాల నిర్వహణ జరుగుతుందన్నారు. మే నెల 30వరకు పనులు పూర్తిచేయాలని ఆదేశాలు ఉన్నాయని, పాఠశాలలు పునఃప్రారంభమైయ్యే నాటికి సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ ఎఇ సంతోష్, ఎపిఎం దేవానంద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షులు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## భువనగిరి కోట మీద ఎగిరేది బీజేపి జెండానే



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** భువనగిరి కోట మీద ఎగిరేది బీజేపి జెండానేనని బీజేపి జనగామ అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు చిమ్ముల నరేందర్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో బల్ల శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ నేడు భువనగిరి బీజేపి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ నామినేషన్ జరుగుతుందని కావున ఈ కార్యక్రమానికి కేంద్ర విదేశి వ్యవహారాల శాఖ మంత్రి జయశంకర్, ఎంపీ, ఓబీసీమోర్చా జాతీయ అధ్యక్షులు కె లక్ష్మ ణ్‌లు హాజరవుతున్నారని కావున మండలంలోని ప్రతి గ్రామం నుండి బీజేపి కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై నామినేషన్ ర్యాలీలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపి మండల ప్రధాన కార్యదర్శి జలంధర్, బీజేవైఎం మండల అధ్యక్షులు బంగారు మహేష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కనకయ్య, జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ గద్ద రాజు, మండల సీనియర్ నాయకులు సీతారాములు, భాస్కర్ పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని సీపీఎం జిల్లా కమిటి సభ్యుడు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల నాయకుడు సోమసత్యంలు అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం రాత్రి కురిసన వర్షాలకు తడిసిన ధాన్యాన్ని వారు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షంతో ధాన్యం తడవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. వెంటనే మండల అధికారులు చర్యలుతీసుకొని తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ముస్కు ఇంద్రారెడ్డి, సతీష్, ధనమ్మ, శ్రీలత,పాల్గొన్నారు.

## అంబలి కేంద్రాన్ని పారంభించిన మున్సిఫల్ చైర్‌పర్సన్



**ప్రజాపక్షం/సదాశివపేటః** సధాశివపేట పట్టణంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆత్మకూర్ రామాగౌడ్ తన తండ్రి ఆత్మకూర్ కిష్టాగౌడ్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని సోమ వారం మున్సిపల్ చైర్ పర్సన్ ఆపర్ణ శివరాజ్ పాటిల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ పాటిల్ శ్రీనివాస్ గౌడ్, నరసింహ గౌడ్ ,సాతాని శ్రీశైలం, వాదోని రాజు, విజయ్ ,ఖలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** గ్రామ పంచాయితిల ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటుచేసినట్లు ప్రత్యేక అధికారి, పశువైద్యాధికారి డాక్టర్ రామారావు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని పడమటి కేశవాపూర్, మనసాన్‌పల్లి, సాల్వాపూర్ గ్రామాలలో ప్రజల అవసరాల నిమిత్తం గ్రామ పంచాయితీల ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు, కారోబార్లు, గ్రామ పంచాయితి సిబ్బంది, పాల్గొన్నారు.

## ఓటర్ అవగాహన సదస్సు




**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో ఫిరంగి గడ్డ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాల పిల్లలచే ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేసి ఓటర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఇ.జోనా, మండల విద్యాశాఖ అధికారి యన్.రంగయ్య, మాస్టర్ ట్రేనర్స్ రాజు, మనేందర్ రెడ్డి, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు మున్సిపాలిటి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యువత ఓటును వృథా చెయ్యొద్దు




**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** యువత ఓటును వృథా చెయ్యొదని బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు రాయపురపు కుమారస్వామి అన్నారు. సోమవారం వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలో భారతీయ జనతా పార్టీ యువ మోర్చా మండల ఉపాధ్యక్షులు పెందోట మహంత్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట బిజెపి మండల అధ్యక్షులు రాయపురపు కుమారస్వామి చేతుల మీదుగా బిజెపి కండువా కప్పుకొని పార్టీలోకి ఆహ్వానించారు. నూతన ఓటర్లు యువకులు తమ ఓటును వృధా చేయకుండా బిజెపి పార్టీకి ఓటు వేసి నరేంద్ర మోడీకి కానుకగా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులు నిర్వహించవద్దు



**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** బెల్ట్ షాపులు నిర్వహించ వద్దుఅని వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య,సిఐ, సూర్య ప్రకాష్.లు అన్నారు.సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ లొ వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బెల్ట్ షాప్ నిర్వాహకులకు పోలీస్ స్టేషన్ లో కౌన్సెలింగ్ ఇచ్చారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మద్యం అమ్మితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. ఈ సదస్సులో బెల్ట్ షాప్ నిర్వాహకులు పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులున్నారు.

## పిజెఆర్ కాలనీవాసులతో ఎంపి అభ్యర్థి



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధిః** అమీన్పూర్ మునిసీపాలిటీ పరిధిలోని పీజేఆర్ కాలనీ వాసులకు మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు, ముదిరాజ్ ఆదివారం కలిశారు. ఎం.పీ ఎన్నికలలో తనను గెలిపించాలని వారి మద్దతు కోరారు. ఈ సందర్భంగా కాలనీవాసులంతా తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. అనంతరం కాలనీలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసకున్నారు. ఆయా వాటిన్నింటీని పరిష్కరిచేందుకు తన వంతుగా కృషి చేస్తానని కాలనీవాసులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు నాగేంద్ర ,రంజీత్, మణికుమార్, వంశీ బాలజీ ,రాజా ,సురేష్ ,రవివర్మ, అశోక్, గోపాల్, జగదీష్, రవి చంద్ర శాస్త్ర , హరీష్ ,కోటేశ్వరరావు ,నరేంద్ర పాల్గొన్నారు.

# అకాల వర్షాలకు రైతులు అప్రమత్తంగా ఉండాలి



ప్రజాపక్షం/జయశంకర్‌భూపాలపల్లి/ప్రతినిధి: అకాల వర్షాలకు అన్నదాతలు అప్రమత్తంగా ఉండాలని, రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం చిట్యాల మండలంలోని అందుకుతండా, గిద్ద ముత్తారం గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అకాల వర్షాలు వస్తున్నాయని రైతులు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యం అకాల వర్షాలకు తడవకుండా చర్యలు చేపట్టాలని కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన మిల్లులకు తరలించాలన్నారు. రైతులు కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరకు దాన్యం విక్రయించొద్దని, రైతులు పండించిన పంటకు మద్దతు ధర చెల్లించడానికి జిల్లాలో 189 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏ గ్రేడ్ రకం ధాన్యానికి 2203 రూపాయలు, బి గ్రేడ్ రకానికి 2183 రూపాయలు మద్దతు ధర కల్పించినట్లు తెలిపారు. నిర్ణయించిన కనీస మద్దతు దరకంటే తక్కువకు విక్రయించొద్దని, ఎవరైనా తక్కువ ధరకు కొలుగోలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. రైతులు ఒకేసారి మూకుమ్మడిగా ధాన్యాన్ని మార్కెట్ తీసుకురాకుండా దశల వారిగా వ్యవసాయ అధికారులు సూచించిన తేదీల్లో కొనుగోలు కేంద్రాలను తీసుకురావాలని రైతులకు సూచించారు. రైతులు ధాన్యం విక్రయాలకు కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన పుడు వ్యవసాయ అధికారులు జారీ చేసిన ధ్రువీకరణ పత్రం, బ్యాంక్ పాసు పుస్తకం మొదటి రెండు పేజీలు, ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్ పత్రాలను వెంట తెచ్చుకోవాలని ఆయన తెలిపారు.

## శ్రీరేణుక ఎల్లమ్మ దేవి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం



ప్రజాపక్షం/నర్సాపూర్: మండల పరిధిలోని అహ్మద్ నగర్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి సమేత ధ్వజస్తంభ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం జరుగుతుందని గౌడ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 22 నుండి 24 వరకు శ్రీ రేణుక ఎల్లమ్మ ఉత్సవాలు జరుగుతాయని వెల్లడించారు. సోమవారం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి విగ్రహ ఊరేగింపు ఘనంగా జరిగింది. మంగళవారం విగ్రహమూర్తుల మూలమంత్ర హోవనము, బుధవారం విగ్రహమూర్తుల ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట, శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి కళ్యాణము, అమ్మవారికి బోనాలు తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి మాధవానంద సరస్వతి వస్తారని తెలిపారు. ఈ ఉత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మకు మొక్కులు తీర్చుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమం గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు గౌడ సంఘం నాయకులు తెలిపారు.

## తొర్రూరులో బిజెపి ఇంటింటా ప్రచారం



ప్రజాపక్షం/తొర్రూరు : పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు పట్టణ కేంద్రంలో బిజెపి పార్టీ సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా బిజెపి మహబూబాద జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాములు మాట్లాడుతూ దేశంలో ఎప్పుడూ లేనంతగా అభివృద్ధి జరిగిందని, మును ముందు మరింత అభివృద్ధి జరగాలంటే మరో మారు ప్రధాని మోదీ కావాలని, మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాలలో దూసుకపోతున్నదన్నారు. భారత్‌ను విశ్వ గురువుగా చేయడం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మోదీని సమర్దిస్తూ, వరంగల్ పార్లమెంటు బరిలో ఉన్న ఆరూరి రమేష్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈసందర్భంగా తొర్రూరు పట్టణం లోని పలు బూతులలో బిజెపి చేసిన అభివృద్ధి పనుల కరపత్రాలతో ఇంటింటా ప్రచారం చేశారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు పల్లె కుమార్, తాటి జగదీష్, సందీప్, శేఖర్, రాజు, విజయ్, హరీష్, రాజ్‌కుమార్, శ్రీనాథ్, యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మానసిక ఒత్తిడిని జయించాలి



ప్రజాపక్షం/ములుగుజిల్లా/ప్రతినిధి: విద్యార్థులు మానసిక ఒత్తిడిని జయించాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య అన్నారు. ఈ నెల 24వ తేదీన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ పరీక్ష ఫలితాలు విడుదలవుతున దృష్ట్యా విద్యార్థుల్లో పరీక్షలో ఫెయిల్ అయితే తీవ్రమైన మానసిక ఒత్తిడికి లోను కాకూడదని, తిరిగి మరల పరీక్ష రాసి పాస్ అయ్యే అవకాశాలు ఉన్నాయని, ఆత్మహత్యలకు పాల్పడకూడదని, విద్యార్థులు మనో ధైర్యంతో మానసిక ఒత్తిడిని జయించాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ఒక ప్రకటనలో జిల్లాలోని విద్యార్థులందరికి పిలుపునిచ్చారు. ఎవరైనా విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురయినట్లయితే వారు జిల్లాలో అందిస్తున్న టెలి మానస సేవలను ఉపయోగించుకోవాలని, వారు వెంటనే టోల్‌ఫ్రీ నెం టెలి మానస కాల్ సెంటర్ 14416 నంబర్‌కు కాల్ చేసి సంప్రదించాలని లేదా ములుగు జిల్లా ఆసుపత్రిలో మానసిక ప్రత్యేక వైద్య నిపుణులు అందుబాటులో ఉన్నారని, వారిని సంప్రదించాలని వారికి కౌన్సిలింగ్ సేవలు ఉచితంగా అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పరీక్ష ఫలితాల పట్ల వారిని మానసిక ఒత్తిడికి గురి చేయవద్దని, పిల్లల పట్ల వారు బాధ్యతాయుతంగా ఉండి వారికి మనోనిబ్బరాన్ని, ధైర్యాన్ని కలిగించాలని మానస టోల్ ఫ్రీ నెంబర్‌ను ఉపయోగించుకోవాలని తెలిపారు.

## చల్మెడ గ్రామంలో మండలేశిని కల్యాణానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే



ప్రజాపక్షం/నిజాంపేట్: నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ రజక సంఘం ఆధ్వర్యంలో మండలేశిని కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాజా మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ రజక సంఘం ఆరాధ్య దేవుడైన మండలేశిని కళ్యాణ మహోత్సవానికి నన్ను పిలిచి కళ్యాణ మహోత్సవ కళ్యాణోత్సవంలో పాల్గొనే భాగ్యం కలిగించిన రజక సంఘం సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. కళ్యాణ మహోత్సవానికి స్థానిక టీఆర్ఎస్ నాయకులు భాస్కరరావు రజక సంఘానికి 10000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో భాస్కరరావు ఎంపీటీసీ బాల్రెడ్డి, పార్టీ ప్రెసిడెంట్ సుధాకర్ రెడ్డి, మహేందర్, కిష్టాగౌడ్, బాజీ దుర్గయ్య, చంద్రం దుర్గయ్య, సాకల సంఘం సభ్యులుగ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

### పైన పటారం...లోన లోటారం
## విజ్ఞాన బండాగారానికి ఇదేం గతి




ప్రజాపక్షం/నెక్కొండ: విజ్ఞాన బండాగారాలు శాఖ గ్రంథాలయాలు అంటూ చాలా మంది వ్యక్తులు మేధావులు అంటుంటారు. అలాంటి విజ్ఞాన బండాగారానికి చిత్రమైన పరిస్థితి దాపురించిన సంఘటన వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయానికి ఏర్పడింది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నెక్కొండ శాఖ గ్రంథాలయ భవనానికి మరమ్మత్తుల నిమిత్తం రూ.8లక్షలు కేటాయించింది. ఆ ఎనిమిది లక్షలతో గ్రంథాలయంకు మరమ్మతులు ఫ్లోరింగ్, కిటికీల మరమ్మత్తులు, బాత్రూంలకు మరమ్మత్తులు, భవనానికి కొత్త హంగులతో కలర్లు వేసి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. కానీ విజ్ఞాన బండాగారంలో నూతనంగా ఎలాంటి పుస్తకాలు ప్రభుత్వం ఇవ్వకపోవడం తప్పు పట్టిన చెదలు పట్టిన పుస్తకాలతోనే నిత్యం గ్రంథాలయనికొచ్చే ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇన్ని మెరుగులు హంగులు ఎవరికోసం అందులో ప్రజలకు విజ్ఞానాన్ని అందించే కొత్త కొత్త పుస్తకాలు ప్రభుత్వం ఇవ్వకపోవడం బాధాకరంగా ఉందంటూ పలువురు విచారణ వ్యక్తం చేస్తున్నారు.

## పలు సంఘాలను సందర్శించిన తెలంగాణ చేనేత కమిషనర్



ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి: సిద్దిపేటలోని పలు చేనేత సహకార సంఘాలతో ఉత్పత్తి చేస్తున్న వస్త్రములను తెలంగాణ చేనేత కమిషనర్ అలుగు వర్షిని,జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్‌తో కలిసి సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా చేనేత ఉత్పత్తులను పరిశీలించి కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సంఘంలో నేసిన వస్త్రములను పరిశీలించిన త్వరలో కొనుగోలు చేయడం జరుగుతుందని వారికి హామీ ఇచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నూతనంగా వంద నెంబర్ గల నూలుతో నూతనంగా వస్త్రములు, చీరలు తయారు చేయాలని కార్మికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో చేనేత రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ అశోక్,ట్రెస్కో డిపార్ట్‌మెంట్ రతన్ కుమార్,సిద్దిపేట జిల్లా హ్యాండ్లు ఏడి స తోష్ కుమార్, ఏడివో ప్రవీణ్ రెడ్డి, ముదిగొండ శ్రీనివాస్,గుండు రవితేజ,పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన రమేష్



ప్రజాపక్షం/ఖానాపూర్: మండలంలోని అశోకనగర్ గ్రామంలో గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లెపు సమ్మక్క వెంకట నారాయణగౌడ్‌ల కుమారుడు చందన వంశీగౌడ్‌ల వివాహ కార్యక్రమానికి గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ ముఖ్య అతిథిగా సోమవారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మోకుదెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోడిశాల సదానందం గౌడ్, రాష్ట్ర నాయకులు గంప రాజేశ్వర్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు జూలూరి హరిప్రసాద్‌గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పంజాల వెంకట్, నాగెల్లి శివకుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందించిన ఎంపిడిఓ



ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి: గురుకుల పాఠశాలకు ఎంపికైన విద్యార్థులను ములుగు ఎంపిడిఓ అభినందించారు. సోమవారం ములుగు ఎంపిడిఓ రామకృష్ణ ములుగు మండలంలోని ఎంపిపిఎస్ బరిగలపల్లి పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందించే సిఎంబిఫ్ అల్పాహారాన్ని రుచి చూడడం జరిగింది. అదేవిధంగా పాఠశాలలో జరగాల్సిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని పాఠశాల చైర్పర్సన్ కాయిత పద్మ కుమారస్వామి ప్రధాన ఉపాధ్యాయులకు వివరించారు. గురుకుల పాఠశాలకు ఎంపికైన ముగ్గురు విద్యార్థులు కాయిత మనుశ్రీ, గరిగ సృజన, కొమ్ముల రోజిలిన్‌లను అభినందించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు, విద్యాబోధన చేస్తున్న విధానాలు చూసి ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి పోషన్న, సహచర ఉపాధ్యాయులు పోరిక రతన్ సింగ్, మంద రాజులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్పర్సన్ కాయిత పద్మ కుమారస్వామి పాల్గొని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

## జహీరాబాద్ పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా సురేష్ శెట్కార్ నామినేషన్ దాఖలు

ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి: జహీరాబాద్ పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా సురేష్ శెట్కార్ నామినేషన్ ఒక సెట్ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి క్రాంతి వల్లూరుకు అందజేశారు.

## బిజెపి నూతన కార్యవర్గం ఎన్నిక

**ప్రజాపక్షం/కమలాపూర్:** కమలాపూర్ మండల కేంద్రంతో పాటు శనిగరం, ఉప్పల్ గ్రామాలకు చెందిన భారతీయ జనతా పార్టీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు కమలాపూర్ మండల అధ్యక్షులు కట్కూరి అశోక్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శిగా బండి కోటేశ్వర్, ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులుగా పోతిరెడ్డి నవీన్, హన్మకొండ జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులుగా మౌటం రమేష్ బాబు, గూడూరు ప్రసాద్ లను హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ ఆదేశాల మేరకు ఎన్నికల జరిగినట్లు తెలిపారు. కాగా వీరి ఎన్నిక పట్ల మండలంలోని బిజెపి నాయకులు, మిత్రులు అభినందనలు తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/సంగెం:** మండలంలోని చింతలపల్లి గ్రామంలో ఝాన్సీ లక్ష్మీ బాయి గ్రామ సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దారు రాజ్‌కుమార్, ఎంపీడీఓ రవీందర్ ప్రారంభించారు. వడ్లు కొనుగోలు చేయడానికి కమిటీ సిద్ధంగా ఉండానల్నారు. తేమ శాతం 17, తాలు 1, మట్టి పెల్లలు 1, చెడిపోయిన మొలకెత్తిన, పురుగులు తిన్న ధాన్యం 5, పూర్తిగా తయారుకాని ధాన్యం ముడుచుకుపోయిన మిశ్రమం 3 తక్కువ రకాల మిశ్రమం, చెత్త తాలు, పల్లు రాళ్లు లేకుండా తీసుక రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం కిషన్, కార్యదర్శి రాజ్ కుమార్, సీసీ సురేష్, శత్రజ్ఞుడు, కమిటీ సభ్యులు శ్రీమతి, కవిత, రాధిక, మంజుల, లక్ష్మీ, ప్రవీణలత, విజయ, రవి, పాపయ్య, యాకయ్య, హమాలీలు శ్రీను, భద్రయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య




**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ఎంఈఓ రాంకిషన్ రాజు అన్నారు. హసన్‌పర్తి జడ్పీఎస్ఎస్ బాలికల పాఠశాల నుంచి పదవీ విరమణ పొందిన వెలిదె ప్రసాద్, గోపగాని రాజయ్యల పదవీ విరమణ సన్మాన సభలో ప్రధానోపాధ్యాయురాలు ఎన్నంశెట్టి సుమాదేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంఈఓ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నదని శిక్షణ పొందిన ఉపాధ్యాయులు అందించే నాణ్యమైన విద్యను ప్రతీ ఒక్కరూ ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ డైరెక్టర్ చకిలం రాజేశ్వర్‌రావు, జడ్పీఎస్ఎస్ బాలుర హెచ్ఎం విజయలక్ష్మి, శీలం రజిత, డీటీఎఫ్, పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర, జిల్లా నాయకులు, మండలంలోని హైస్కూళ్ల హెచ్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు



**ప్రజాపక్షం/జఫర్గడ్ :** మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు శ్రీ కడియం శ్రీహరి గారి సమక్షంలో జఫర్‌గఢ్ మండలంలోని తీగారం నుండి బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన సుమారు 50మంది నాయకులు, కార్యకర్త, యువకులు కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు. పార్టీలో చేరిన వారికీ శాసనసభ్యులు కడియం శ్రీహరి, వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య హనుమకొండలో ఎమ్మెల్యే నివాసంలో కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ రైతాంగం సంక్షేమానికి పని చేస్తుందని అన్నారు. పార్టీలో చేరిన కార్యకర్తలందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. తనని ఎంపీ గా గెలిపిస్తే, వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గన్ని మరింత అభివృద్ధి చేస్తా అని భరోసా నిచ్చారు.

# ప్రజల అభివృద్ధిని మరచిన పాలకులు



**ప్రజాపక్షం/తొర్రూరు :** పాలకులు ప్రజల అభివృద్ధిని మరిచి తన స్వంత ప్రయోజనాలకు పరిమితం అవుతున్నారని సీపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథ) మహబాదు జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. సోమవారం మహబాదు జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలో సీపిఐ ఎంఎల్ 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా సీనియర్ నాయకులు ముంజంపల్లి వీరన్న జెండా ఎగురవేశారు. ఈకార్యక్రమానికి కొత్తపల్లి రవి ముఖ్య అథిధిగా పాల్గొని మాట్లాడుతూ నాటి నుండి నేటి వరకు ప్రజల పక్షాన పోరాడుతున్న విప్లవ పార్టీలలో సీపిఐ ఎంఎల్ అగ్రగామిగా ఉంటున్నదని, అయినా పాలకులు మాత్రం తమ స్వంత ప్రయోజనాలకు పరిమితమై ప్రజల అభివృద్ధిని విస్మరిస్తున్నారన్నారు.
కేంద్రంలో మోదీ ప్రభుత్వం దేశానికి అన్నం పెట్టే రైతన్నలకు శాపంగా వ్యవసాయ వ్యతిరేక చట్టాలను, దేశంలోని సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికుల హక్కుల కాలరాస్తూ ప్రయివేటు వ్యక్తులకు దేశ సంపదను దారదత్తం చేస్తున్నారని విమర్శించారు. మోదీ మరోమారు అధికారంలోకి రావడానికి అసత్యాలు, అబద్దాలు చెపుతున్నారని, దేశ ప్రజానీకం ఆలోచించాలన్నారు.
రాబోయే ఎన్నికలలో బిజెపి, ఎన్‌డిఎ కూటమిని ఓడించి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇతర పార్టీలను విమర్శించడం తప్ప ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పర్చడంపై దృష్టి పెట్టాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు చింతా నవీన్, షరీఫ్, బాలు, బీమా, వెంకన్న, రామస్వామి, యాకస్వామి, వీరస్వామి, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి బిడ్డ నీలం మధును గెలిపించుకుంటాం



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** హైదరాబాద్ పార్టీ ఆఫీసులో ప్రొఫెసర్ కోదండరాంను మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు మర్యాదపూర్వకంగా కలిసారు. మెదక్ పార్లమెంట్ ఎన్నికల బరిలో నిలిచిన బీసీ బిడ్డ నీలం మధు ముదిరాజ్ ను గెలిపించుకుంటామని తెలంగాణ జనసమితి పార్టీ అద్యక్షుడు ప్రొఫెసర్ కొదండరాం అన్నారు. తెలంగాణ జన సమితి పాఈర్ట అద్యక్షుడు ప్రొపెసర్ కొదండరాం మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కొదండరాం మెదక్ పార్లమెంట్ పరిధి నియోజకవర్గ రాజకీయాలపై చర్చించారు. పార్లమెంట్ ఎన్నికలలో బీసీలు గెలిచేందుక ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు. తమ శక్తి మొత్తాన్ని ఉపయోగించి అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తామన్నారు. మెదక్ జిల్లాలోని ప్రజా సంఘాలన్నింటని ఏకం చేస్తామన్నారు. బిఆర్ఎస్ ,బిజేపిలు ఒకే భావాలంతో పనిచేస్తున్నాయని ఈ ఎన్నికలలో ఆయా పార్టీలను ఓడించేందుకు అందరు ఐక్యం కావాలని పిలుపు నిచ్చారు.

# సోడా స్టేషన్న్ ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు




**ప్రజాపక్షం/ సదాశివపేట:** సోడా స్టేషన్‌ను కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు ప్రారంభించారు. సంగారెడ్డి పట్టణంలో హైయిటిక్ బావార్చి క్యాంపస్ నందు సంగారెడ్డి పట్టణానికి చెందిన హరీశ్వర్, ప్రణీత్ రెడ్డి అనే ఇద్దరు యువకులు స్వయం ఉపాదిని కల్పించుకొని సోడా స్టేషన్ అనే వ్యాపారాన్ని నెలకొల్పాడు, ఇట్టి కార్యక్రమానికి ముఖ్య కాంగ్రెస్ నాయకులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజును ఆహ్వానించారు. పులిమామిడి రాజు రిబ్బన్ కట్ చేసి సోడా స్టేషన్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంల సోడా తాగడం వలన ఉపశమనం కలుగుతుందన్నారు. ఇట్టి అవకాశాన్ని సంగారెడ్డి ప్రజలు ఉపయోగించుకోవాలని సూచించారు. నేటి యువత ఎవ్వరి మీద ఆదార పడకుండా ఏదో ఒక వ్యాపారాన్ని ఎంచుకోవాలని సూచించారు. ఇంత చక్కని ఆలోచన చేసిన వారిరువురిని పులిమామిడి రాజు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తిర్మల్, రాములన్న, నక్కల శ్రీనివాస్, సందు, బొట్టు వెంకన్న , నర్సిములు , మునిపల్లి రమేష్, సోమ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ దేవాలయ వార్షికోత్సవ ఆహ్వాన పత్రికలు అందజేత



**ప్రజాపక్షం/కొండపాక:** కొండపాక మండల కేంద్రంలోని దుద్దెడ గ్రామంలోని పెద్దమ్మ దేవాలయ 5వ వార్షికోత్సవాలు మే 2 నుండి 4వ తారీఖు వరకు కార్యక్రమాల నిర్వహణ ఉంటుందని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్టు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. సోమవారం రోజున వార్షికోత్సవ ఆహ్వాన పత్రికలను మాజీ మంత్రి ఈటల రాజేందర్, మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుకు ఆహ్వాన పత్రికలను అందజేసి పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవానికి విచ్చేయాలని కోరారు.దానికి వారందరూ సానుకులంగా స్పందించారన్నారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మిద్దె శివకుమార్, పెద్దమ్మ దేవాలయ కమిటీ అధ్యక్షుడు కాట రమేష్, ప్రధాన కార్యదర్శి పోతుగంటి నాగరాజు, చిరుముల శ్రీనివాస్, పాతర్ల కొండలు, నర్సింగారావు, తోట యాదగిరి, జగపతి, నాగరాజు, చిరుముల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభను జయప్రదం చేయాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** ఈనెల 24న వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్‌పార్టి అభ్యర్థి కడియం కావ్య దాఖలు చేసే నామినేషన్ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి హాజరవుతున్నారని సీఎం సభను జయప్రదం చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సిరెడ్డిల ఆదేశాలమేరకు సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్‌పార్టి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, ఎ రాఘవరావులతో కలిసి ఆయన మాట్లాడుతూ 24వ తేదీన మడికొండలో జరిగే బహిరంగ సభకు పాలకుర్తి నియోజకవర్గం నుండి ప్రజలు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. మే 13న జరిగే ఎంపీ ఎన్నికల్లో నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యకు 1లక్ష ఓట్ల మెజార్టీ ఇవ్వాలని అందుకోసం ప్రత కార్యకర్త సైనికునివలె పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఆదినారాయణ, గడ్డం యాకసోమయ్య, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు గోనె మహేందర్ రెడ్డి, ఎండీ సలీం, మాచర్ల పుల్లయ్య, మొలుగూరి యాకయ్య, ఎల్లయ్య,ఆంజనేయులు, పాల్గొన్నారు.

